అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

సోమవారం 11, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :237 | పేజీలు :06

ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య
- భూ, అట్రాసిటీ సమస్యలపై అధికారులతో సమీక్ష

03

ప్రజలే ప్రథమ ప్రాధాన్యం

మంత్రి కొండా సురేఖ

03

మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు!

- 14న విచారణకు వస్తానన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదలైన విచారణ

5



6

సమగ్ర కుటుంబ సర్వేపై సందేహాలెన్నో?

- వివరాలిచ్చేందుకు ఆసక్తి చూపని జనాలు
- సర్వే బృందాలపై ప్రజల అసహనం
- గతంలో దరఖాస్తుల సంగతేంటని ప్రశ్నలు?
- సమాధానాలు చెప్పలేకపోతున్న అధికారులు
- ఇంటింటా సమగ్ర సర్వే సక్సెస్ అయ్యేనా?



ఇసుక క్వారీలు. బొగ్గు గనులు. కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ (కేటీపీపీ). అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు ఇవి కాసుల వర్షం కురిపిస్తున్నాయి. అందినకాడికి దండుకోవడంలో కొందరు అధికారులు పోటీ పడుతున్నారు. విధి నిర్వహణలో కర్తవ్యాన్ని పక్కనపెట్టి అక్రమార్జనే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. అంతేకాదు ఇల్లీగల్ ఇన్కమ్ నకు ఉన్న ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోవద్దని ప్రైవేటు సైన్యాన్ని నియమించుకొని వసూళ్లకు తెగబడుతున్నారు. ముఖ్యంగా ఈ జిల్లాలో రవాణా శాఖలోని ఓ కీలక అధికారి తీరు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. ఓవర్ లోడ్ పేరుతో అతను లారీలు, టిప్పర్లు, ఇతర వాహనాల యజమానుల నుంచి ఓపెన్ గా కలెక్షన్ చేస్తున్నట్లు తెలిసింది. తనిఖీల పేరుతో వివిధ రూట్లలో వాహనాలను ఆపటం తన ఒక్కడి నుంచి కావడం లేదని కొందరు ప్రైవేట్ వ్యక్తులతో ప్రత్యేకంగా ఓ టీమును ఏర్పాటు చేసుకున్నాడు. ఇంకేముంది.. ఆయన డైరెక్షన్ లో ప్రైవేట్ సైన్యం రహదారులపై తనిఖీల పేరుతో వాహనాలు ఆపి వసూళ్ల దందా కొనసాగిస్తుంది.

—అక్షరదర్బార్, నిఘా విభాగం

వసూళ్ల అడ్డా(ధ)మాని!

2 లో

భూపాలపల్లి జిల్లాలో 'ఓవర్' కలెక్షన్

- జిల్లాలో ఇసుక క్వారీలు, బొగ్గు గనులు, కేటీపీపీ, అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్
- ఇసుక, బొగ్గు, బూడిద లోడుతో నిత్యం వందల సంఖ్యలో తిరుగుతున్న లారీలు
- ఓవర్ లోడ్ పేరుతో రహదారులపై వాహన తనిఖీలు
- తనిఖీల కోసం రవాణా శాఖలోని ఓ అధికారి స్పెషల్ గా ఓ ప్రైవేట్ టీమ్
- అధికారి డైరెక్షన్ లో లారీలను ఆపి వసూళ్లకు ప్రైవేటు సైన్యం లైన్ క్లియర్
- అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతున్న వసూళ్లపై 'అక్షరదర్బార్' స్పెషల్ స్టోరీ

ఇసుక వేధింపులు..!

- గృహ నిర్మాణాలకు ఇసుక కొరత
- ఇబ్బందులు పడుతున్న సామాన్యులు
- అవసరాల పేరిట కొందరి దుర్వినియోగం
- ప్రత్యామ్నాయం కోసం వేడుకోలు

తలాపున పారుతుంది గోదారి..మన చేను...మన చెలక ఎడారి ...నీ చుట్టూ సిరిలున్నా నీ నోటి కందదన్న ..నీ చేతిలోని బువ్వే నీ నోటి కందదన్న..అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రామగుండం మండలం మూర్ మూర్ గ్రామానికి చెందిన మల్లావఘుల సదాశివుడు అనే కవి తన ఆవేదనను అక్షరాల రూపంలో తెలియపర్చి అలోచింపచేసాడు.తలాపునే గోదారి ఉన్న మనం వాడుకోలేని దుస్థితిపై ఆ రచయిత త్రాగు,సాగు నీటి గోసను పాట రూపంలో తెలియపర్చగా ప్రస్తుతం అలాంటి పరిస్థితులే జయశంకర్ భూపాలపల్లి కాటారం మండలంలో కానవస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

—అక్షర దర్బార్,కాటారం

2

పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు

- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్
- భూపాలపల్లి ములుగు జిల్లాల్లో పర్యటన

5

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక

వసూళ్ల ఆమ్దాని!

భూపాలపల్లి జిల్లాలో 'ఓవర్' కలెక్షన్



- జిల్లాలో ఇసుక క్వారీలు, బొగ్గు గనులు, కేటీపీపీ, అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్
- ఇసుక, బొగ్గు, బూడిద లోడుతో నిత్యం వందల సంఖ్యలో తిరుగుతున్న లారీలు
- ఓవర్ లోడ్ పేరుతో రహదారులపై వాహన తనిఖీలు
- తనిఖీల కోసం రవాణా శాఖలోని ఓ అధికారి స్పెషల్ గా ఓ ప్రైవేట్ టీమ్
- అధికారి డైరెక్షన్ లో లారీలను ఆపి వసూళ్లకు ప్రైవేటు సైన్యం లైన్ క్లియర్
- అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతున్న వసూళ్లపై 'అక్షరదర్బార్' స్పెషల్ స్టోరీ

అక్షరదర్బార్, నిఘా విభాగం :

ఇసుక క్వారీలు. బొగ్గు గనులు. కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ (కేటీపీపీ). అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు ఇవి కాసుల వర్షం కురిపిస్తున్నాయి. అందినకాడికి దండుకోవడంలో కొందరు అధికారులు పోటీ పడుతున్నారు. విధి నిర్వహణలో కర్తవ్యాన్ని పక్కనపెట్టి అక్రమార్జనే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. అంతేకాదు ఇల్లీగల్ ఇన్కమ్ నకు ఉన్న ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోవద్దని ప్రైవేటు సైన్యాన్ని నియమించుకొని వసూళ్లకు తెగబడుతున్నారు. ముఖ్యంగా ఈ జిల్లాలో రవాణా శాఖలోని ఓ కీలక అధికారి తీరు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. ఓవర్ లోడ్ పేరుతో అతను లారీలు, టిప్పర్లు, ఇతర వాహనాల యజమానుల నుంచి ఓపెన్ గా కలెక్షన్ చేస్తున్నట్లు తెలిసింది. తనిఖీల పేరుతో వివిధ రూట్లలో వాహనాలను ఆపటం తన ఒక్కడి నుంచి కావడం లేదని కొందరు ప్రైవేట్ వ్యక్తులతో ప్రత్యేకంగా ఓ టీమును ఏర్పాటు చేసుకున్నాడు. ఇంకేముంది.. ఆయన డైరెక్షన్ లో ప్రైవేట్ సైన్యం రహదారులపై తనిఖీల పేరుతో వాహనాలు ఆపి వసూళ్ల దందా కొనసాగిస్తుంది. ఈ జిల్లాలోని ఇసుక క్వారీల నుంచి ప్రతి రోజు కొన్ని వందల సంఖ్యలో లారీలు ఇసుక లోడుతో హైదరాబాద్, వరంగల్ మహానగరాలతో పాటు ఇతర ప్రాంతాలకు వెళుతున్నాయి. సింగరేణి సంస్థకు చెందిన భూపాలపల్లి ఏరియాలోని బొగ్గు గనులు, ఓపెన్ కాస్ట్ (ఓసీ)లతో పాటు మల్హర్ మండలంలోని తాడిచెర్లలో గల ఓపెన్ కాస్ట్ నుంచి నిత్యం వందల సంఖ్యలో లారీలు బొగ్గులోడుతో ఈ జిల్లా నుంచి తిరుగుతున్నాయి. గణపురం మండలంలోని చెల్పూర్ వద్ద గల కేటీపీపీ నుంచి వెలువడే బూడిదతో లోడుతో లారీలు ఇతర ప్రాంతాలకు వెళుతున్నాయి. ఇక వీటికి తోడు కాళేశ్వరం వద్ద అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ పనిచేస్తున్నది. అక్రమ వసూళ్లకు సమృద్ధిగా అవకాశాలు ఉండటాన్ని రవాణా శాఖలోని కీలక అధికారి క్యాష్ చేసుకుంటున్నాడు. తన రూటే సెప'రేట్' అనే రీతిలో కలెక్షన్ కింగ్ గా ఇక్కడ తనదైన ముద్ర వేస్తున్నారు.

డీలు కుదుర్చుకునే వరకు..

విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఇసుక, బొగ్గు, బూడిద లోడుతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ఈ జిల్లాలో తిరుగుతుండటం వల్ల అధికారి తన ప్రైవేట్ సైన్యంతో కలిసి తనిఖీలకు దిగుతున్నారు. తన లైన్ లోకి రాని వాహనాలను అవసరమైతే జిల్లా సరిహద్దు దాటేవరకు ఆయన సైన్యం వెంబడిస్తుంది. తనతో డీల్ కుదుర్చుకునే వరకు ఆ వాహనాలను ఆపి పెద్ద మొత్తంలో డబ్బు గుంజుతున్నారు. తన పేరులోనే సంపాదన ఉందనే రీతిలో వాహనాల యజమానుల నుంచి అవగాహన కుదుర్చుకుని నెల నెల మామూళ్లు వసూలు చేస్తున్నారు. తనతో మాట్లాడకుండా ఓవర్ లోడ్ తో వెళ్తున్న లారీల యజమానుల నుంచి బలవంతంగా ఎక్కువ మొత్తంలో డబ్బు వసూళ్లకు పాల్పడుతూ లారీల యజమానుల్లో కలవరం సృష్టిస్తున్నారు. చివరకు తనిఖీల పేరుతో తమ వాహనాలను ఆపొద్దని లారీల యజమానులు తనకు నెల నెల మామూళ్లను సమర్పించుకునే పరిస్థితిని కల్పిస్తున్నారు. ఓవర్ లోడ్ లేదా ఇతర కారణాలతో తాను వాహనాన్ని ఆపిన సమయంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల్లో ఎవరైనా లైన్ లోకి వచ్చి తాను ఆపిన వాహనాన్ని వదిలిపెట్టాలని చెబితే అపుడు విడిచిపెట్టి.. పైరవితో వెళ్లిపోయిన వాహనాన్ని కాపు కాసి, మళ్లీ పట్టుకుని ఫైన్ వేసే వరకు ప్రత్యేక నిఘా పెడుతున్నారు. మొత్తానికి జిల్లాలో ఇసుక, బొగ్గు, బూడిద, ఇతర సరుకులను రవాణా చేసే లారీల యజమానులు ఎందుకీ తలనొప్పి అని వసూళ్ల ఆమ్దాని ఫిక్స్ చేసిన నెల మామూళ్ల అమౌంట్ ను ముట్టజెపుతూ నడిపిస్తున్నారు. తన దారి రహదారి అనే విధంగా మామూళ్లు ఇవ్వడం తప్ప మరో మార్గం లేదని తన వైఖరితో లారీల యజమానులకు స్పష్టం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని ప్రభుత్వం చెప్పుంటే.. ఈయన గారు తన స్వప్రయోజనాల కోసం ఓవర్ లోడ్ కు వసూళ్లతో రైట్ చెప్పుండటం ఇక్కడ చర్చనీయాంశమైంది. సదరు అధికారి ప్రైవేట్ సైన్యంలో ఎంతమంది ఉన్నారు, వారెవరు, వాహనాల యజమాల నుంచి ఓవర్ కలెక్షన్ ఎలా చేస్తున్నారు, పెట్రోల్ బంకులు, హోటల్స్, కిరాణ షాపుల నిర్వాహకుల సహకారం ఎలా తీసుకుంటున్నారు?

మామూళ్ల మొత్తం వంటి వివరాలు
రేపటి సంచికలో...

ఇసుక వేధింపులు..!

- గృహ నిర్మాణాలకు ఇసుక కొరత
- ఇబ్బందులు పడుతున్న సామాన్యులు
- అవసరాల పేరిట కొందరి దుర్వినియోగం
- ప్రత్యామ్నాయం కోసం వేడుకోలు

అక్షర దర్బార్,కాటారం : తలాపున పారుతుంది గోదారి..మన చేను...మన చెలక ఎడారి ...నీ చుట్టూ సిరిలున్నా నీ నోటి కందదన్న ..నీ చేతిలోని బువ్వే నీ నోటి కందదన్న..అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రామగుండం మండలం మూర్ మూర్ గ్రామానికి చెందిన మల్లావఝుల సదాశివుడు అనే కవి తన ఆవేదనను అక్షరాల రూపంలో తెలియపర్చి అలోచింపచేసాడు.తలాపునే గోదారి ఉన్న మనం వాడుకోలేని దుస్థితిపై ఆ రచయిత త్రాగు,సాగు నీటి గోసను పాట రూపంలో తెలియపర్చగా ప్రస్తుతం అలాంటి పరిస్థితులే జయశంకర్ భూపాలపల్లి కాటారం మండలంలో కానవస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాటారం మండలానికి తలాపున మానేరు నది ఉన్నప్పటికీ కాటారం మండలంలో సొంతింటి కలను నిజం చేసుకోవాలనే కలలు కంటున్న మధ్య తరగతి ప్రజలను ఇసుక కొరత తీవ్రంగా వేధిస్తున్నది.దీన్ని ఆసరాగ తీసుకుంటున్న కొందరు అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తూ క్యాష్ చేసుకుంటున్నారు.దీంతో మాకు ఇసుక ఇప్పించండి మహాప్రభో అంటూ లబోదిబోమంటున్నారు.కాగా సామాన్యుల కోసమైన సంబంధిత అధికారులు ఇసుక పాలసీ విధానాన్ని అమలు చేయాలని వేడుకుంటున్నారు.

స్థానిక అవసరాల పేరిట దుర్వినియోగం

కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామ పరిధిలో గల మానేరు నది ప్రవహిస్తుండగా ఇసుక నిల్వలు పుష్కలంగా ఉన్నాయి.అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో విలాసాగర్,దామెరకుంట,గుండ్రాత్పల్లి గ్రామాల పరిధిలో ఐదు ఇసుక క్వారీలను ఏర్పాటుచేసి ఇసుక పాలసీని తీసువచ్చి ఖజానాను పెంచుకున్నది.కాళేశ్వరం ప్రాజెక్ట్లో

భాగంగా అన్నారం బ్యారేజీకి సంబంధించిన కరకట్టలు నిర్మించగా ఇసుకను తీసే విధానానికి బ్రేక్ పడినట్లయ్యింది. అయితే కనీస స్థానిక అవసరాలకు ఇసుకను ఉపయోగించాల్సింది ఉండగా ఇదే అదనుగా తీసుకున్న ఇసుక దొంగలు ఆ ఇసుకను దుర్వినియోగానికి పాల్పడడం గమనార్హం. ఈక్రమంలో స్థానిక అవసరాల పేరుతో అదే ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు సంబంధిత అధికారులను మేనేజ్ చేసుకుని దందాకు తెరలేపారు.ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తీసుకువచ్చి డంపులుగా ఏర్పాటుచేయడం ఆ ఇసుకను లారీల్లో తరలించి సొమ్ముచేసుకోవడంతో ఆనోటా ఈ నోటా బయటికి రాగా అప్రమత్తమైన అధికారులు ఆ చోటు నుండి ఇసుక తరలింపును పూర్తిగా బంద్ పెట్టారు.దీంతో అక్రమార్కుల సంగతి దేవుడెరుగు కానీ ఇసుక కోసం కనీస గృహ నిర్మాణ సంబంధిత అవసరాలకై సామాన్య ప్రజలు పడుతున్న బాధలు వర్ణణాతీతమనే చెప్పుకోవచ్చు.

ఇసుక పాలసీ తీసుకొచ్చేనా..

కాటారం మండలంలో గృహ నిర్మాణ అవసరాల కోసం వేదన పడుతున్న ప్రజలు జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ ఇసుక పాలసీ విధానాన్ని తీసుకురావాలని కోరుతున్నారు. అక్రమ ఇసుకాసురులపై చర్యలు తీసుకుంటూనే గృహ నిర్మాణాలకై ఇసుక అందుబాటులో ఉండేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలంటున్నారు.ఇసుక కొరత వల్ల ప్రత్యామ్నాయంగా వాగుల ఇసుక ను వాడాల్సి వస్తుందని తద్వార ఇండ్ల పటిష్టత దెబ్బతినే అవకాశముందని ఆవేదన చెందుతున్నారు.రూపాయి..రూపాయి పోగోసి నిర్మించుకుంటున్న ఇండ్ల నిర్మాణాలకు ఇసుక అనేది కీలకమని నాణ్యత లేని ఇసుకను వాడడం వల్ల రాబోయే కాలంలో ఇండ్లు దెబ్బతినే అవకాశాలున్నాయంటూ చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా కలెక్టర్ రాహుల్ శర్మ స్పందించి కాటారం మండలంలో గృహ నిర్మాణ అవపరాలకై ఇసుక పాలసీ తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న మంత్రి కొండా సురేఖ

ప్రజలే ప్రథమ ప్రాధాన్యం

- సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ
- మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటన
- ఓసిటీలోని క్యాంపు కార్యాలయంలో వినతుల స్వీకరణ

అక్షరదర్బార్, వరంగల్: ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల సహకారంతో సాధ్యమైనంత త్వరలో వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కార్యాచరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ ఓ సిటీలోని క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో మంత్రి సురేఖ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఉదయం క్యాంప్ ఆఫీసుకు చేరుకున్న ఆమె ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు డివిజన్లకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు క్యాంప్ ఆఫీసు కార్యాలయానికి చేరుకుని తమ సమస్యలను మంత్రికి వివరించారు. అధికారులతో ఫోన్ లో మాట్లాడి చాలా వరకు సమస్యలను మంత్రి సురేఖ అక్కడిక్కడే పరిష్కరించారు. గతంలో అధికారులకు నివేదించి, పరిష్కారానికి నోచుకోని విజ్ఞప్తులపై ఆరా తీసిన మంత్రి, సంబంధిత అధాకారులతో ఫోన్ లో మాట్లాడి వెంటనే ప్రజల విజ్ఞప్తులను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. గతంలో వచ్చిన దరఖాస్తులు, వాటిలో పరిష్కారానికి నోచుకున్నవి, పలు కారణాలతో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులపై మంత్రి సురేఖ ఆరా తీశారు.
ఆయా శాఖల అధికారులతో మాట్లాడి ప్రాధాన్యత క్రమంలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మంత్రి సురేఖ ఓపిగ్గా తమ సమస్యలను విని పరిష్కారం చూపినందుకు ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజలే ప్రథమ ప్రాధాన్యమని, ప్రజల సంక్షేమమే పరమావధి అని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు. వరంగల్ తూర్పులోనూ, హైదరాబాద్ లోనూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటానని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- భూ, అట్రాసిటీ సమస్యలపై అధికారులతో సమీక్ష

అక్షరదర్బార్, హనుమకొండ: ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను డిసిపిలు రవీందర్, సలీమా, ఏసీపీలు తిరుమల్, దేవేందర్ రెడ్డి, తిరుపతి, కిషోర్ కుమార్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ చైర్మన్ దృష్టికి తెచ్చారు. భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, పోలీస్ అధికారులను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీలతను అడిగారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. హసన్ పర్తి మండలం మునిపల్లిలో దళితుల భూమి సమస్యకు సంబంధించి వారం రోజుల్లో నివేదికను తమకు అందజేయాలన్నారు.
ఎస్సీ ఎస్టీ కేసులు పెండింగ్ లో ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 18వ తేదీన ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి ఎస్సీ ఎస్టీ కేసుల విషయంపై మాట్లాడనున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ రాజ్యాంగ బద్ధ కమీషన్ అని పేర్కొన్నారు. వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే ఎస్సీ ఎస్టీల సమస్యలను పోలీసులు ఓపికగా వినాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్నేహపూర్వక పోలీసింగ్ ను అమలు చేస్తున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో కేసు తీవ్రతను బట్టి స్టేషన్ బెయిల్ ఇవ్వాలని పోలీసు శాఖకు సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో నమోదైన మొత్తం 21 కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజులలో సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, జవహర్ లాల్ నాయక్, చుంచు రాజేందర్, రడపాక పరంజ్యోతి, సింగారపు రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న శ్రీనివాస్ రెడ్డి

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అక్షరదర్బార్, దుగ్గొండి : ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం దుగ్గొండి మండలం గోపాలపురంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి హాజరై గ్రామంలోని లబ్ధిదారులైన లోనె రాధిక రూ.19500, భోగ మనోహర్ రు.60వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో దుగ్గొండి మండల పార్టీ ఉపాధ్యక్షుడు లోనే శ్రీనివాస్, గోపాలపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు ముప్పారపు వీరేశం, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనుగుల కుమారస్వామి ,గోపు రాజు,గోపు సాంబయ్య,కుకట్ల రాజు,బొగ పోషలు,గుళ్లపెల్లి రమేష్ ,గోపు రవి,తదితరులు పాల్గొన్నారు.

పిడిఎస్ బియ్యం పట్టివేత

అక్షర దర్బార్, నెక్కొండ : అక్రమంగా నిలువ చేసిన 110 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని సోమవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు, నెక్కొండ పోలీసులతో కలిసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... నెక్కొండ మండలం రాజీవ్ నగర్ కు చెందిన మహమ్మద్ పాషా మండలంలోని వివిధ గ్రామాల నుండి సేకరించిన 110 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం సుమారుగా రెండు లక్షల 76 వేల విలువ చేయగా సమాచారం మేరకు స్థానిక పోలీసులతో కలిసి టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. మహమ్మద్ పాషా పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

పట్టుబడిన పిడిఎస్ బియ్యాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

గుడుంబా తరలిస్తున్న నలుగురి అరెస్ట్

రెండు బైక్ లు స్వాధీనం

అక్షర దర్బార్,శాయంపేట : సోమవారం తెల్లవారుఝామున శాయంపేట మండలం సూర్యనాయక్ తండా శివారులో రూట్ వాచ్ నిర్వహించి గుడుంబా తరలిస్తున్న సూర్యనాయక్ తండా కు చెందిన మాలోత్ కొమురయ్య,మాలోత్ సమ్మక్క , జర్పుల రవీందర్ , జర్పుల కవిత అనే నలుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు బైక్ లు, 48 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రూట్ వాచ్ లో ఎస్సై జ్యోతి, కానిస్టేబుల్ అఖిల్ కుమార్ పాల్గొన్నారు.

గుడుంబా తరలిస్తూ పట్టుబడిన నిందితులు

వాటర్ ట్యాంక్ ల నిర్మాణానికి శంకుస్థాపన

అక్షరదర్బార్,గణపురం: గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలో డీఎంఎఫ్టీ నిధుల నుంచి సుమారు రూ.73 లక్షలతో రెండు వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులను గుత్తేదారు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సోమవారం
11.11.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

సర్వేను పరిశీలిస్తున్న ఇన్చార్జీ కమిషన్ సుష్మ

సర్వే అధికారులకు సహకరించాలి

పరకాల మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సుష్మ

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల గణన సర్వే పరకాల పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్న సర్వే అధికారులు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించాలని తప్పుడు తడకలు లేకుండా నివేదిక తయారు చేయాలని పరకాల మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ సుష్మ అన్నారు. సోమవారం పరకాల పురపాలక సంఘం 11వ వార్డులో సమగ్ర కుటుంబ కుల గణన సర్వేను ఇన్చార్జి కమిషనర్ సుష్మ ఆకస్మికంగా పరిశీలించారు. సర్వే అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. సర్వే అధికారులకు సహకరించి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ పూర్తిస్థాయిలో సర్వే అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్వో రఘు, సర్వే అధికారులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- రైతులు పండించిన ప్రతీ గింజనూ కొనుగోలు చేస్తాం..
- డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

అక్షర దర్బార్, మరిపెడ : రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అన్నారు. మండలంలోని రాంపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీని కోసం రూ.25 వేల కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం సమాకూర్చుతోందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

పుస్తకాలు అందజేస్తున్న ప్రవాస భారతీయ వాసవిసంఘం బాధ్యులు

చర్లపల్లి పాఠశాలకు పుస్తకాలు బహూకరణ

ప్రవాస భారతీయ వాసవి సంఘం ఆధ్వర్యంలో రూ.30వేల విలువైన పుస్తకాలు అందజేత

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయ బృందంతో నివాళులు అర్పించారు. చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పాఠ్య పుస్తకం కొనుక్కో అని అన్న కందుకూరి వీరేశలింగం పంతులు ఆలోచనను ఆచరణలో పెడుతూ ప్రవాస భారతీయ వాసవి సంఘం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు దాదాపు 30 వేల రూపాయల విలువగల కథల పుస్తకాలను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచు రాజకుమార్, బత్తుల రవీందర్, అంగన్వాడీ టీచర్స్ భీముది లక్ష్మి, నందిపాటి సంధ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బుగులోని జాతర షురూ...

పోయి వద్దాం రండి..

- కొండల నడుమ కొలువు దీరిన వెంకన్న
- భక్తుల గుబులు తీర్చే బుగులు వెంకన్న గా ప్రసిద్ధి..
- ఏటా కార్తిక మాసంలో జాతర
- ఈనెల 14 వ తేదీ నుండి 18 వరకు జాతర బ్రహ్మోత్సవాలు

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులోని ఎత్తైన కొండల్లో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జాతర ప్రతి ఏటా నవంబర్ మాసంలో కార్తీక పౌర్ణమి కి అంగరంగ వైభవంగా జరుగుతుంది.దీంతో ఈ యేడు కూడా ఈనెల 14 వ తేదీ నుండి 18 వ తేదీ వరకు జాతర బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.భక్తుల కొంగుబంగారమై కోర్కెలు తీర్చే కొలువుదీరిన వెంకటేశ్వర స్వామిగా, భక్తుల గుబులు పోగొట్టే బగులు వెంకన్న గా స్వామి వారు ప్రసిద్ధి. దీంతో జాతర బ్రహ్మోత్సవాలకు బుగులోని కొండల్లో సందడి మొదలైంది. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండే కాక రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు ప్రతిఏటా జాతరకు లక్షల్లో వస్తుంటారు.దీంతో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతర కమిటీ అన్ని పనులు పూర్తి చేస్తున్నారు.

స్వయంభుగా వెలిసి...

సుమారు కొన్ని వందల సంవత్సరాల క్రితం గ్రామ శివారులోని ముక్కుడి గుడి గడ్డ అనే ప్రాంతం పై స్వామివారు కొలువై ఉండగా తిరుమలగిరి గ్రామస్తులు నిత్య పూజలు చేసి జాతర నిర్వహించేవారు.కానీ ఆ కాలంలో గ్రామస్తులు బియ్యం కోసం రాత్రి వేళల్లో వడ్లను రోకలి బండలతో దంచేవారు.దీంతో ఆ రోకలి బండల సప్పుల్లకు నిద్ర పట్టక గుబులు (భయం)తో వెంకటేశ్వరస్వామి వారు సతీసమేతంగా పద్మావతి,అలివేలు అమ్మ వార్ల తో శివారులో ఉన్న ఎత్తైన కొండల్లో వెలిశాడని ఇక్కడి స్థానికులు చెబుతుంటారు.కొందరు గొర్ల కాపరులు కొండపైకి గొర్ల ను మేపడానికి వెళ్ళినప్పుడు కాపరుల గొర్లు, చల్ల ముంతలను మాయం చేశాడని గొర్ల కాపరులు భయంతో స్వామివారిని వేడుకోగా తిరిగి యధా స్థానంలోకి వచ్చాయని కొందరి భావన.దీంతో అప్పటినుండి స్వామివారిని భక్తుల గుబులు(భయం)పోగొట్టే బుగులు వెంకన్న స్వామిగా కొలవడం ప్రసిద్ధి.

జాతర ప్రత్యేకతలు.

ప్రతి యేటా ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగే జాతరలో మొదటి రోజు అనగా 14 వతేది గురువారం రోజున స్వామివారిని తిరుమలగిరి గ్రామంలోని అర్చకులు కురుమాచలం వెంకటేశ్వర్లు ఇంటి దగ్గర నుండి స్వామివారి సతీ సమేత ఉత్సవ విగ్రహాలను స్వామివారి రథంలో ఊరేగింపు గా మేల తాళాలతో బుగులోని కొండల దగ్గరికి తీసుకెళ్తారు.సాయంత్రం వెంకటేశ్వరస్వామి వారికి పద్మావతి, అలివేలు అమ్మవార్ల తో కళ్యాణం నిర్వహించి అనంతరం కొండపైకి తీసుకెల్లి అర్చనలు అభిషేకం చేస్తారు.రెండవ రోజు అనగా 15వ తేదీ శుక్రవారం రోజున కోరిన కోర్కెలు తీరిన భక్తులు తమ మొక్కు బడి ప్రకారం స్వామివారికి ఏనుగు బండ్లు గడ్డితో తయారు చేసిన (ప్రభ బండ్లు),గుర్రపు వాహనాలు, ఏడు యంత్రాల బండ్లు కట్టుకొని వచ్చి జాతర ప్రాంగణంలోని స్తంభం చెట్టు చుట్టూ తిప్పి వారు మొక్కులు తీర్చుకుంటారు.16 వ తేదీ శనివారం అనగా పల్లారం బండ్ల తో స్వామి వారి కొండ దగ్గరికి వచ్చి వారి మొక్కుల ప్రకారం కోళ్లు, మేకల తో వంటలు వండుకొని చిందు విందు తో రాత్రి జాతర ప్రాంగణంలో నిద్రపోతారు.17న ఆదివారం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేస్తూ కొండపై భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు.18న సోమవారం సాయంత్రం కొండపై నుండి తిరిగి గ్రామంలోకి చేరుకుంటాడు. దీంతో జాతర బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం

జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి

లక్షల్లో భక్తులు జాతరకు వస్తారు. వారికి అన్ని సౌకర్యాలు కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు చొరవతో మహిళా భక్తుల కోసం నూతనంగా జాతర ప్రాంగణంలో మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మిస్తున్నాం. గతంలో కంటే ఈసారి మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం.

జాతరను విజయవంతం చేద్దాం

ఈవో బిళ్ల శ్రీనివాస్

ఈనెల 14 నుండి ప్రారంభమయ్యే జాతరలో భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం. కొండపైన స్వామి వారి దర్శనానికి వెళ్ళే భక్తుల కోసం చలవ పందిళ్ళు ఏర్పాటు చేస్తున్నాం. అన్ని శాఖల అధికారులతో సమిష్టిగా పనిచేసి జాతరను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నాం. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలి.

నిరాధారమైన వార్తలు రాస్తే సహించేది లేదు

- నకిలీ విలేఖరులపై ఎస్పీకీ డీపీఆర్ఓ ఫిర్యాదు

అక్షరదర్బార్, మహబూబాబాద్: నకిలీ విలేకరులుగా చలామణి అవుతూ ఉన్నతాధికారుల ప్రతిష్టను దెబ్బతీసేలా నిరాధారమైన వార్తలు రాస్తే సహించేది లేదని మహబూబాబాద్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. విలేకరులుగా చలామణి అవుతూ ఉన్నతాధికారుల ప్రతిష్టను దెబ్బతీసేలా నిరాధారమైన వార్తలు రాసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట టీఎన్జీఓ, టీజీఓ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యోగస్తులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. నకిలీ విలేకర్ల ఆగడాలను అరికట్టాలని ఉద్యోగ సంఘాల నేతలు నినాదాలతో కలెక్టరేట్ ప్రాంతాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా డీపీఆర్ఓ మాట్లాడుతూ.... నకిలీ విలేఖరులు కొంతమంది ఉన్నతాధికారుల ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు వార్తలు రాస్తూ అధికారులను, సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేసి అలజడులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. పత్రికలలో వచ్చే కథనాలు ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉండాలని హితవు పలికారు. జీఓ నెంబర్239 నిబంధనలు ప్రకారమే అక్రిడేషన్ కార్డ్స్ జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు. అధికారుల ప్రతిష్టను దెబ్బతీసేలా నిరాధార తప్పుడు వార్తలు రాస్తే ఇకపై కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ నకిలీ విలేకరుల వల్ల నిజమైన పత్రికలలో పనిచేస్తున్న విలేకరులపై ప్రజల్లో చులకన భావం కలిగి విలేకరుల ప్రతిష్టకు భంగం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీకి నఖిలీ విలేకర్లపై చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాల నేతలు ఫిర్యాదు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్

రైతులకు ఇబ్బందులు కలగనీయొద్దు

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...

అక్షర దర్బార్, కేసముద్రం : ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలునీయొద్దని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లోని గోడౌన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కొనసాగించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయడంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు మ్యాశ్చర్ చూసి ధాన్యాన్ని సేకరించాలని,తగినన్ని గన్ని సంచులు సిద్ధంగా ఉంచుకోవాలని,ప్యాడీ క్లీనర్స్,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు,విద్యుత్తు, మరుగుదొడ్ల వంటి సదుపాయం కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డి.ఎం.సివిల్ సప్లై కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు!

- 14న విచారణకు వస్తానన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదలైన విచారణ

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటి వరక అధికారులను మాత్రమే విచారించిన దర్యాప్తు బృందం తొలి సారి బీఆర్ఎస్ నేత, నకరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు నోటీసులు పంపారు. నేడు విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపగా మధ్యాహ్నం 2.30కి హాజరవుతానని ముందుగా తెలిపారు. కానీ అనారోగ్యంగా ఉందని ఈనెల 14 విచారణకు హాజరవుతానని దర్యాప్తు అధికారి అయిన జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి సమాచారం ఇచ్చారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ నలుగురు నిందితులైన ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావులను గతంలో పోలీసులు అరెస్ట్ చేశారు. దర్యాప్తులో భాగంగా నలుగురి నిందితుల ఫోన్లను ఎఫ్ఎస్ఎల్కి పంపించి విశ్లేషించారు. అక్కడి నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా నిందితులు తరచూ పలువురు ప్రముఖులతో ఫోన్ కాల్ మాట్లాడినట్లు గుర్తించారు. మాజీ అదనపు ఎస్పీ తిరుపతన్న ఫోన్లో లింగయ్య కాల్ డేటా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

- ట్యాపింగ్ కేసులో మాజీ ఎమ్మెల్యే

ఈ డేటా ఆధారంగా చిరుమర్తి లింగయ్యను విచారించేందుకు నోటీసులు పంపారు. నిందితుల ఫోన్లో పదుల సంఖ్యలో ప్రముఖుల కాల్ డేటా ఉన్నట్లు సమాచారం. వీటి ఆధారంగా ఒక్కొక్కరిని పిలిచి విచారించనున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు లింగయ్య విచారణ ఆధారంగా మరికొంత మందిని కూడా పోలీసుల విచారించనున్నారు. మొత్తానికి దర్యాప్తు బృందం తీసుకున్న ఈ నిర్ణయం బీఆర్ఎస్ నేతల్లో చర్చనీయాంశంగా మారింది. తదుపరి నోటీసులు ఎవరికి వస్తాయా అని చర్చ మొదలైంది. మరోవైపు ఈ నోటీసులపై బీఆర్ఎస్ ఇంతవరకు స్పందించలేదు.

కులగణన దేశ ప్రగతికి దిక్సూచి

కాంగ్రెస్ యూత్ నాయకులు కాస యాకయ్య

అక్షర దర్బార్, నర్సింహులపేట : దేశ ప్రగతికి కులగణన దిక్సూచిగా నిలుస్తుందని కాంగ్రెస్ యూత్ నాయకులు కాస యాకయ్య అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కులగణన వల్ల కలిగే ప్రయోజనాలను కార్యకర్తలంతా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్నారు . ప్రతిపక్షాల అర్ధరహితమైన విమర్శలని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ప్రజలను చైతన్యపరచాలాన్నారు. కులగణన ప్రాధాన్యాన్ని ఇంటింటికి చేరవేసి, సర్వే సమయంలో కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సందేహాలు నివృత్తి చేస్తూ ముందుకు సాగి పార్టీకి ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా పనిచేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

రేపు రవాణాశాఖ కార్యాలయానికి సీఎం

అక్షర దర్బార్, హైదరాబాద్: ఖైరతాబాద్‌లోని రవాణాశాఖ కార్యాలయానికి సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం రానున్నారు. నూతనంగా నియామకమైన ఏఎంవీఐలకు సీఎం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి నియామక పత్రాలు అందజేయనున్నారు. ఎస్టీఏలో ఖాళీగా ఉన్న ఏఎంవీఐ పోస్టులకు 113 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. గత నెల 21న క్యాండిడేట్ల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేశారు. వారందరికీ ఒకే సారి సీఎం చేతుల మీదుగా జాయింగ్ ఆర్డర్స్ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేశ్ తెలిపారు.

రైతును రాజు చేయడమే ధ్యేయం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

అక్షర దర్బార్, తొర్రూరు : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కర్కాల గ్రామంలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో మురళి, సీనియర్ ఇన్స్పెక్టర్ ఆనంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు మెరుగు మల్లేశం గౌడ్, తూనం శ్రావణ్ కుమార్, రాజేష్ యాదవ్, ఎర్ర వెంకటరెడ్డి, మల్లారెడ్డి, కిషన్ రెడ్డి, హరీష్ రెడ్డి, మధుసూదన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మైనారిటీ గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్య

మైనార్టీ గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ మైనారిటీ దినోత్సవం సందర్భంగా సోమవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ పసునూరి వనజ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరై ప్రసంగించారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన మహనీయుడు అబ్దుల్ కలాం అని కొనియాడారు. గురుకుల విద్యాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నెలకొల్పాబోతుందని పేర్కొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేపై సందేహాలెన్నో..!?

- వివరాలిచ్చేందుకు ఆసక్తి చూపని జనాలు
- సర్వే బృందాలపై ప్రజల అసహనం
- గతంలో దరఖాస్తుల సంగతేంటని ప్రశ్నలు?
- సమాధానాలు చెప్పలేకపోతున్న అధికారులు
- ఇంటింటా సమగ్ర సర్వే సక్సెస్ అయ్యేనా?

అక్షర దర్బార్, కేసముద్రం:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సమగ్ర కుటుంబ సర్వే పై సర్వత్ర సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.నిన్న మొన్నటి వరకు కులాలు మాతృభాషలపై పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ కాగా ఈనెల శనివారం నుంచి మొదలైన ఇంటింటి సర్వే పై కొన్నిచోట్ల ప్రజలు ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్కరోజు కుటుంబ సర్వే చేపట్టిన విషయం తెలిసిందే.మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుటుంబ,ఆర్థిక,విద్య,ఉద్యోగ,ఉపాధి,స్థిరస్తులపై సర్వేను ప్రారంభించింది.అయితే గత ప్రభుత్వం చేసిన సర్వేతో ప్రజలకు ఏమి లబ్ధి జరగలేదని,ఈసారి మళ్లీ మీరు చేస్తే ఏం వస్తుందని అభిప్రాయాలను సర్వే అధికారుల ముందు జనం వెళ్ళబోస్తున్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో అయితే సర్వే బృందాలపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తూనే గతంలో దరఖాస్తుల సంగతేంటో చెప్పమంటూ ప్రశ్నిస్తున్నారు. కుటుంబ వివరాలతో పాటు ఆస్తుల వివరాలు అడిగిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఒక్కో ప్రాంతంలో ఒక్కో తీరుగా ప్రజలు సర్వే బృందాలను ప్రశ్నిస్తుండగా అధికారులు సమాధానాలు చెప్పలేక తలలు పట్టుకుంటున్నారు..

- ప్రధానంగా 56 అంశాలపై సర్వే. ..

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా సమగ్ర సర్వేలో ప్రధానంగా 56 అంశాలపై అధికారులు సర్వే చేపడుతున్నారు.ఇందులో ముఖ్యంగా 48 అంశాలతో ఇంటి యజమాని సభ్యుల వివరాలు సేకరించనున్నారు.అలాగే మరో ఎనిమిది అంశాలు కుటుంబ వివరాలు,స్థిరచర ఆస్తులు,రిజిస్ట్రేషన్ ప్రయోజనాలు,వలసలు,రాజకీయ సమాచారం, సంప్రదాయ కులవృత్తుల వివరాలను నమోదు చేసుకోనున్నారు.ఇలా ప్రభుత్వం ప్రతి ఇంటి నుంచి 56 పైచిలుకు అంశాలతో వివరాలను సర్వే ద్వారా సేకరించనున్నారు.ఈ క్రమంలో కుటుంబ యజమాని సభ్యుల వివరాలను అందిస్తున్న ప్రజలు స్థిరచర ఆస్తుల వివరాలు చెప్పేందుకు కొంచెం వెనుకడుగు వేస్తున్నారు.ఆస్తుల వివరాలు చెప్తే భవిష్యత్తులో ఏం జరుగుతుందోననే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

- ప్రజా పాలన దరఖాస్తుల సంగతేంటి?

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఆరు గ్యారెంటీ పథకాలను అమలుకు శ్రీకారం చుట్టింది.ఇందులో భాగంగా పథకాల లబ్ధి పొందేందుకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులు స్వీకరించారు.ఇందులో గృహ జ్యోతి, గృహలక్ష్మి,సబ్సిడీ గ్యాస్,పించన్లతో పాటు ఇతరత్రా సంక్షేమ పథకాల మంజూరి దరఖాస్తుల్లో పేర్కొన్నారు. అయితే దరఖాస్తులు ఇచ్చిన అనేకమందికి అమలులో కొన్ని మాత్రమే అమలవుతున్నాయి. దీంతో పథకాల లబ్ధి పొందని ప్రజలు ప్రజాపాలన దరఖాస్తుల సంఘతేంటని సర్వే బృందాలను ప్రశ్నిస్తున్నారు.ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించి ఇప్పటివరకు తమకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని వాపోతున్నారు.

- రిజర్వేషన్ల ఫలాలు, పథకాల గురించి?

కుటుంబ సమగ్ర సర్వేలో కుటుంబ వివరాలతో పాటు విద్య,ఉద్యోగ పరంగా రిజిస్ట్రేషన్ ఫలాలు గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన పథకాల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది.అయితే సర్వే బృందాలు ఆ వివరాలను అడిగితే ప్రజలు చెప్పేందుకు నిరాకరిస్తున్నారు.ఇప్పటికే ప్రభుత్వం ద్వారా రిజిస్ట్రేషన్ ఫలాలు పథకాల లబ్ధి గురించి సర్వేల్లో వెల్లడిస్తే మళ్ళీ వాటినే కొనసాగిస్తారా..?నిలిపివేస్తారా అనే అనుమానాలతో పాటు మిగతా ప్రభుత్వ పథకాలకు అర్హులుగా గుర్తిస్తారా..? లేదా అనే అయోమయంలో పడుతున్నారు.దీంతో పూర్తి వివరాలు చెప్పేందుకు ప్రజలు ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది...

- అవగాహన లేకపోవడమేనా?

కుటుంబ సమగ్ర సర్వేకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే సర్వే నిర్వహించే సిబ్బందికి శిక్షణతో పాటు అవగాహన కల్పించారు.ఇంటింటి సర్వేను ఎలా చేయాల వివరాలను ఎలా నమోదు చేసుకోవాలని విషయాలపై అవగాహన కల్పించారు. అయితే సర్వే అధికారులు సిబ్బందికి అవగాహన కల్పించినట్లుగానే ముందస్తుగా ప్రజలకు సర్వేపై ప్రభుత్వం అవగాహన కల్పించకపోవడం మూలంగానే అనేక అపోహలకు దారితీస్తుందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులైన ప్రజలకు సర్వేపై ఏ మాత్రం అవగాహన ఉండదు. ఈ క్రమంలో కుటుంబ, ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి అంశాలపై వివరాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నట్లు తెలుస్తోంది. ముందుగా అవగాహన కల్పిస్తే సర్వే బృందాలకు ప్రజలు సహకరించే వారనే వాదనలు వినిపిస్తున్నాయి...

- సమగ్ర సర్వేపై అనుమానాలు

అనేక సందేహాలు అపోహాల నడుమ సాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే సక్సెస్ అయ్యేనా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.పట్టణ ప్రాంతాల నుంచి మొదలు పల్లెల వరకు ప్రజలు సమగ్ర సర్వేపై సందేహాలే వ్యక్తం చేస్తున్నారు. ఈనెల తొమ్మిదినా సర్వే ప్రారంభం కాగా మొదటి రోజున అనేక ప్రాంతాల్లో సర్వే అధికారులకు ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది.ఒక ఇంట్లో 56 ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటే ఓపిక ఉండాల్సిందే అయితే సర్వే తో ఎలాంటి ప్రయోజనాలు జరగవని అపోహాలో ఉన్న ప్రజలు అధికారులకు వివరాలు అందించేందుకు ఆసక్తి చూపడం లేదని ఈ క్రమంలో సమగ్ర కుటుంబ సర్వే ముందుకు సాగుతుందా లేక ఏమైనా మార్పులు చేస్తారా అని మండలంలోని పలువురు చర్చించుకుంటున్నారు.

పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు

- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్
- భూపాలపల్లి ములుగు జిల్లాల్లో పర్యటన

అక్షరదర్బార్, మహముత్తారం: పేద ప్రజల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. సోమవారం ఆయన భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో పర్యటించారు. మహాముత్తారం ఎంపిడిఓ కార్యాలయంలో యాస్పిరేషన్ పారా మీటర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యా, వైద్య, వ్యవసాయ, ఉద్యాన శాఖలు ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అధికారులు చాలా కష్టపడి పనిచేస్తున్నారని, ఈ రోజు క్షేత్రస్థాయి పర్యటనలో చేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మారుమూల మండలాల అభివృద్ధికి 500 మండలాలను యాస్పి రేషన్ బ్లాకులుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ బ్లాకుల్లో విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అనేక ప్రాంతాల్లో విద్యా, వైద్యం, పారిశుధ్యం గురించి ఇబ్బందులు ఉన్నటువంటి పరిస్థితి ఉందని ఇది చాలా భాదా కరమని అన్నారు. కనీస సౌకర్యాలకు ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయని గ్రహించిన కేంద్ర ప్రభుత్వం కనీస సదుపాయాలు, అవసరాలు కల్పనకు యాస్పిరేషన్ బ్లాకులు ఏర్పాటుకు చేసినట్లు తెలిపారు. వెనుకబడ్డ ప్రాంతాలు ఎక్కడెక్కడ ఉన్నాయని గుర్తించిన తర్వాత దేశవ్యాప్తంగా 500 మండలాలను బ్లాకులుగా ఇవాళ ప్రభుత్వం గుర్తించినట్లు తెలిపారు. ఇవాళ మహాముత్తారం మండలం యాస్పి రేషన్ అంశాలలో దేశవ్యాప్తంగా ఆదర్శంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ప్రధాని ఆదేశాల మేరకు జిల్లాకు వచ్చినట్లు తెలిపారు.

గ్రామపంచాయతీలకు, మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నామని సంజయ్ తెలిపారు. ప్రజల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయడమే కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, మంత్రి పిఏస్ వంశీ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలి

- పి.రవిచంద్ర వర్కింగ్ జర్నలిస్టు

అక్షర దర్బార్, కేసముద్రం : వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కేస ముద్రం మండల పరిధిలోని వర్కింగ్ జర్నలిస్టు పి.రవి చంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.
కేసముద్రం మండలంలోని జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. జర్నలిస్టులకు నగదు రహిత వైద్య ఆరోగ్య సేవలు అందించడంతో పాటు,జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉచిత విద్యను అందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడియేషన్ కా ర్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో గుర్తింపు కలిగిన వివిధ పత్రికల,ఛానల్ లో జర్నలిస్టులుగా గత కొన్ని ఏళ్లుగా పనిచేస్తున్న చాలామంది దారిద్ర రేఖకు దిగువన ఉండి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వర్కింగ్ జర్నలిస్టులకు స్థలాలను కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆయన కోరారు.